క్లుప్తంగా

కొండగట్టుకు హనుమాన్ భక్తుల పాదయాత్ర



ఖానాపురం : మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి విగ్రహం నుంచి హనుమాన్ స్వాములు కొండగట్టుకు కాలినడకన బుధవారం బయల్దేరారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కులు చెల్లించేందుకు కొండగట్టుకు బయల్దేరి వెళ్లారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు రాజ్‌కుమార్, శ్రీను, అంజి, రాము, వెంకన్న, శ్రీను, వెంకటేశ్, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



గీసుకొండ : మండలంలోని కొమ్మాలలో ఎఫ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ సహకారంతో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 96 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 25 మందికి ఆపరేషన్ అవసరమని నిర్ధారించారు. వారికి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని లయన్స్‌క్లబ్ ఆప్తాలమిస్టు వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో పీయూఎం మానస, ఎఫ్ఎఫ్ రాంబాబు, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం



గీసుకొండ : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన సయింపు కిరణ్ ఇటీవల యూపీఎస్సీ ఫలితాల్లో మెరుగైన ర్యాంకు సాధించిన నేపథ్యంలో ఆయన్ను గ్రామంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, ఎనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సదానందం, మాజీ సర్పంచ్‌లు పూంద్రు జయపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, అంకతి నాగేశ్వర్‌రావు, నాయకులు ముంత రాజయ్య, డోలె చిన్ని, కిరణ్ తండ్రి ప్రభాకర్ పాల్గొన్నారు.

హెచ్‌ఎంగా రమేశ్‌బాబు బాధ్యతల స్వీకరణ



పర్వతగిరి : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా రెండోసారి పాక రమేశ్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ బొట్ల గీత, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు. అనంతరం రమేశ్‌బాబు మాట్లాడారు. మన ఊరు–మన బడి– మన బాధ్యతగా భావించి విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంచి ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం కృషి చేస్తామన్నారు.

ఎన్నిక



లెంకల శ్రీనివాస్

నల్లబెల్లి : మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన ప్రతాపరుద్ర ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా లెంకల శ్రీనివాస్ యాదవ్ ఎన్నికయ్యాడు. మండల కేంద్రంలో కమిటీని బుధవారం ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మంద లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కరుణాకర్, కోశాధికారిగా నూటెంకి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన వారికి లెంకల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపాడు.

నియామకం

సంగెం : ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన మెట్టుపల్లి కొమురయ్యను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటున్నందుకు నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

అంత్యక్రియలకు సాయం

గీసుకొండ : మండలంలోని ఆరెపలికి చెందిన ఒంటరి మహిళ మారుపాక రాణి కేన్సర్ వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందగా ఆమె అంత్యక్రియల కోసం మనుగొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి రూ.10 వేలు, ఉటుంబు టీం సభ్యులు రూ.5 వేలు అందజేశారు. రాణికి తండ్రి లేని, తల్లి మానసిక వ్యాధిగ్రస్తురాలైన దుస్థితిలో ఆమె బంధువులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, నాయకులు కొమ్ము శ్రీకాంత్, కందికొండ రాజు, జన్ను రమేశ్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే

నర్సంపేట : ఎర్రజెండా ఎగురవేస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య



నర్సంపేట : ర్యాలీ నిర్వహిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు



నర్సంపేట రూరల్ : మాదన్నపేటలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు



చెన్నారావుపేట : జెండా ఆవిష్కరిస్తున్న తాపీ మేస్త్రీ సంఘం నాయకులు, కార్మికులు





ఖానాపురం : జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



నెక్కొండ : లక్ష్మయ్య స్తూపం వద్ద..

నర్సంపేట, చెన్నారావుపేట, ఖానాపురం, పర్వతగిరి, నెక్కొండ, రాయపర్తి, సంగెం, దుగ్గొండి, నల్లబెల్లి, వర్ధన్నపేట, గీసుకొండ మండలాల్లో బుధవారం మేడేను ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ, బీఆర్టీయూ, ఇతర సంఘాలు, సీపీఎం, తదితర పార్టీల ఆధ్వర్యంలో ఎర్రజెండాలు ఎగరేశారు.

–సాక్షి నెట్‌వర్క్



సంగెం : జెండా ఆవిష్కరిస్తున్న రాజు, కార్మికులు



దుగ్గొండి: నాచినపల్లిలో..



నల్లబెల్లిలో..



గీసుకొండ : కార్మికులను సన్మానిస్తున్న క్లైమెంట్



రాయపర్తి : పెర్కవేడులో..



పర్వతగిరి : కార్మికులతో అరూరి రమేష్



వర్ధన్నపేట : సీఐటీయూ ఆధ్వర్యంలో..

కన్నీళ్లు మిగిల్చిన కాంగ్రెస్ హామీలు

- బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి రమేశ్



పర్వతగిరి : కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుకాక ప్రజలకు కన్నీళ్లే మిగిలాయని బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. మండల కేంద్రం, ఏనుగల్ గ్రామాల్లో బుధవారం ఆయన కార్నర్ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను ఓడించేందుకు కడియం శ్రీహరి అనేక ప్రయత్నాలు చేశాడని దుయ్యబట్టారు. వర్ధన్నపేట ఆస్పత్రిలో పనిచేసిన కడియం కావ్య వైద్యం కోసం వచ్చిన దళితులను కనీసం ముట్టుకోలేదని ఆరోపించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రావు, కొండేటి శ్రీధర్, వరంగల్ తూర్పు బీజేపీ ఇన్‌చార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్, జిల్లా నాయకులు గాడిపల్లి రాజేశ్వర్‌రావు, బన్న ప్రభాకర్, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, నాయకులు ఏకాంతం, మధు తదితరులు పాల్గొన్నారు.

'గ్యారంటీల' అమలులో ప్రభుత్వం విఫలం



మచ్చాపూర్‌లో మాట్లాడుతున్న ధర్మారెడ్డి

గీసుకొండ : ఆరు గ్యారంటీల హామీలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. మండలంలోని కొమ్మాల, సూర్య, దస్రు, అర్జ్య తండాలతోపాటు మచ్చాపూర్, అనంతారం, ఎలుకుర్తి, ఆరెపల్లి, బొడ్డుచింతలపల్లి, మొగిలిచర్ల, రెడ్డిపాలెం, పోతరాజుపల్లిలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఎంపీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం అవుతుందన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, కార్యదర్శి చల్లా వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ ధర్మారావు, ఏనుమాముల మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం, మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా సీతారాంనాయక్ గెలుపునకు కృషి చేయండి



నర్సంపేట : మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి బీజేపీ తరపున బరిలో నిలిచిన అజ్మీర సీతారాం నాయక్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ పట్టణ కమిటీ మాజీ అధ్యక్షుడు బాల్నె జగన్ కోరారు. ఈ మేరకు 153వ బూత్ అధ్యక్షుడు రమేశ్ పాండ్య ఆధ్వర్యంలో పట్టణంలోని మల్లంపల్లి రోడ్డులో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు, అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చిన్న రవీందర్‌సింగ్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కనుక గణేశ్, నితీశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



నెక్కొండ : పార్టీలో చేరిన వారితో మాధవరెడ్డి



పర్వతగిరి: కాంగ్రెస్‌లో చేరిన వారితో నాగరాజు

నెక్కొండ : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని దీక్షకుంటకు చెందిన కారు కరుణాకర్, జమాండ్ల రంజిత్, మాజీ వార్డు సభ్యుడు పానకంటి యేసు, నాగెల్లి ఉప్పలయ్య, కారు పరశురాములు, ముద్దు కొమ్మాలు, బత్తుల కనకమ్మ, నాగెల్లి నర్సింహస్వామి, అన్న కుమారస్వామి, అందె మహేందర్, పల్ల కొండ రాములు, చీర కుమారస్వామి, రుద్ర దుర్గయ్య, తదితరులు కాంగ్రెస్‌లో బుధవారం చేరగా వారికి ఎమ్మెల్యే మాధవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. సమష్టిగా పని చేసి మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో పార్టీ జెండా ఎగరేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ మాజీ సర్పంచ్‌లు సంకినేని ధర్మారావు, గొర్ల మల్లయ్య ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే నాగరాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

5 నుంచి ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు

నర్సంపేట : ఈనెల 5 నుంచి పట్టణంలోని అంగడి సెంటర్‌లోని లీడ్ లైబ్రరీలో ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు నిర్వహిస్తామని ప్రభుత్వ ఆంగ్ల ఉపాధ్యాయుడు, లీడ్ గ్రామీణ గ్రంథాలయ రూపకర్త కాసుల రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు. తరగతులు 5న ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని చెప్పారు. 18 ఏళ్లుగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 26వ బ్యాచ్ అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు వారి కోరిక మేరకు అదనంగా సమయం కేటాయించనున్నట్లు వివరించారు. సెల్ నంబర్ 7981068048లో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

సమాజ ఉన్నతిలో యువత కీలకం



కళాజాతలో మాట్లాడుతున్న సీఐ సూర్యప్రకాశ్

రాయపర్తి : సమాజ ఉన్నతిలో యువత కీలకమని వర్ధన్నపేట సీఐ సూర్యప్రకాశ్ తేటతెల్లం చేశారు. మండలంలోని గన్నారంలో విద్య, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల్య వివాహాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, బాల్య కార్మిక వ్యవస్థ, తదితరాలపై పోలీస్ జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన కళాజాతలో సీఐ మాట్లాడారు. యువత క్రమశిక్షణను అలవర్చుకోవాలని, ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా ప్రణాళికాయుతంగా ఎదగాలని, క్రీడలతోపాటు ఆటపాటల్లోనూ భాగస్వామ్యం కావాలని సూచించారు. సమాజంలోని మూఢ నమ్మకాలు, అసాంఘిక శక్తులు, దురాచారాలపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. గుట్కా, గంజాయి, డ్రగ్స్, తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. సమాజంలోని రుగ్మతలు, దురాచారాలు, తదితరాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో ప్రజలు సహకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్సై వడ్డె సందీప్‌కుమార్, కళాబృందం ఇన్‌చార్జ్, ఉమెన్ ఏఎస్సై నాగమణి, బృందం సభ్యులు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజ్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టుల సందర్శన



మాట్లాడుతున్న జోనా

వర్ధన్నపేట : లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని పట్టణ పరిధిలోని ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టులను ఎంసీసీ నోడల్ అధికారి జోనా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మూడు బృందాలు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరిగేలా చూడాలని చెప్పారు.

ఆకాశమే హద్దుగా ఎదగాలి



విద్యార్థినులను సన్మానిస్తున్న హెచ్‌ఎం

సంగెం : విద్యార్థులు భవిష్యత్‌లో మరింత ప్రణాళికతో చదివి ఆకాశమే హద్దుగా ఎదగాలని మండలంలోని మొండ్రాయిలోని ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎం కె.విజయ ఆకాంక్షించారు. పదో తరగతి పరీక్షల్లో మండల టాపర్లుగా నిలిచిన నాగబెల్లి జ్యోత్స్న (9.8), నాగబెల్లి హసిక (9.7)లను స్కూల్ ఆవరణలో హెచ్‌ఎం మెమోంటో అందజేసి సన్మానించారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోని వనరులను వినియోగించుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, ఆరుణ, మనోహర్, వీరకుమార్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధేశ్వరుడికి మల్లెపూలతో అలంకరణ

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్ధేశ్వరుడిని (శివలింగం) భక్తులు బుధవారం మల్లెపూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు బీఎం.శాస్త్రీ, సాయి శాస్త్రీ, గణేష్ శాస్త్రీ పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.